



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు 10


## నాలాపై ఉన్న ఆక్రమణలను
# తొలగించాలి
### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని గాయత్రినగర్ నాలాపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.నాలా నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు.వారి వినతిపై స్పందించిన ఆయన అధికారులతో కలిసి గాయత్రినగర్ నాలాను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా నాలా పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అందులో భాగంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను త్వరగా తరలించాల న్నారు.అదే విధంగా నాలా పై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు. యుద్ధప్రాతి పదికన పనులను పూర్తి చేసి గాయత్రినగర్ వాసుల సమస్యను పరిష్కరించాలని సూచించారు.ప్రతి ఏడాది వర్షాకాలం వస్తే స్థానికులు వంద నీటితో సతమ తమవు తున్నారన్నారు.అందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తే నాలా నిర్మాణ

మిగతా 2లో

## భారీ వర్షంలో విధులు నిర్వహించిన నగర
# ట్రాఫిక్ పోలీసులు-హైడ్రా సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్ న్యూస్ఃనగరంలో గురువారం కురిసిన భారీ వర్షానికి జంట నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో రోడ్లమీద వర్షపునీరు నిలిచి,రాకపోకలు స్తంభించిపోవడమేగాక, ట్రాఫిక్ స్తంభించింది. దీంతో నగర ట్రాఫిక్ పోలీసులు-హైడ్రా సిబ్బందికల్సి లోతట్టు ప్రాంతాల్లో రోడ్లమీద వర్షపు నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే

మిగతా 2లో



# జోనల్ కమిషనర్ సాబ్ జర దేఖో

- 20 ఏళ్లయిన అభివృద్ధికి నోచుకోని ఖాద్రీ కాలనీ
- జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నా ప్రభుత్వ పథకాలకు దూరం
- మా కాలనీపై కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్న అన్ని డిపార్ట్మెంట్లు
- కాలనీలో ఎటు చూసినా గుట్టలు గుట్టలుగా చెత్త కుప్పలు
- పన్నులు కడుతున్నాం ప్రభుత్వాలు మారుతున్నాయి మా బతుకులు మారట్లే
- ఖాద్రి కాలనీవాసుల ఆవేదన



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ ఖాద్రి కాలనీ ఏర్పడి 20 ఏళ్లు గడిచి నా ఎటువంటి అభివృద్ధికి నోచు కోక మౌలిక సదుపాయాల కల్పనకు ఎదురుచూస్తూ జీవనం సాగిస్తున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాలనీ అధ్యక్షులు జమీర్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 4 వేల జనాభా, 2 వేల ఓట్లు ,1500 నివాస గృహాలు ఉన్న ఖాద్రి కాలనీ ప్రజలు మీడియా సాక్షిగా వారి గోడును వెల్లడించారు. ప్రజా ప్రతినిధుల అవసరం కొద్దీ ఎన్నికల సమయంలో మేము గుర్తుకు వస్తామని, ఆ తరువాత మమ్ములను పట్టించుకునే నాధుడే ఉండడని ఆరోపించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వీధులలో మురుగునీరు చేరి కంపు కొడుతున్నా,

మిగతా 2లో

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ గురువారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. నిఘా నేత్రాల పనితీరు, గోదాం భద్రతను కూడా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు గోదాం వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
8 ఆగస్టు 2025

# నియోజకవర్గంలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం : ఎమ్మెల్యే గాంధీ

## చందానగర్ లో రూ. 3 కోట్ల 33 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



చందానగర్,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని రూ.మంజీరా పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వీకర్ సెక్షన్, శంకర్ నగర్, కెఎస్ఆర్ ఎన్క్లేవ్, ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్,అర్జున్ రెడ్డి కాలనీలలో రూ. 3. 33 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాలువ నిర్మాణం పనులకు, పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. అందరూ సహకరిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు

## నిరంతర కృషితోనే సాధ్యం : కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ మరియు గణేష్ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి 88 లక్షలు మంజూరైనట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎంపికైన నాటి నుండి సుమారు 50 కోట్ల రూపాయలు నిధులు హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం తెచ్చి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కోట్లాది రూపాయలు నిధులుమంజూరు చేయించినట్లు తెలిపారు . రాబోయే రోజుల్లో క్యాంప్ ఇన్ కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో మరిన్ని నిధులతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని కాలనీలకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# బీసీ కమిషన్ కీలక నిర్ణయాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ సమావేశం ఈరోజు ఉదయం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరిగింది. ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి, మెంబర్ సెక్రటరీ శ్రీమతి బాలా మాయాదేవి (ఐ.ఏ.ఎస్) పాల్గొన్నారు. సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమాచార సేకరణపై సుదీర్ఘ చర్చ జరిగింది. పలు శాఖలు కమిషన్‌కు తగిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాయని తీవ్ర అసంతృప్తిని కమిషన్ వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 25వ తేదీన అన్ని శాఖల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయనుంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీడ్ పథకానికి సంబంధించి, ధరఖాస్తుదారులకు డిఎన్‌టి సర్టిఫికేట్లు జారీ చేసే విధానాలపై కమిషన్ తుదినిర్ణయం తీసుకొని నివేదికను త్వరలో ప్రభుత్వానికి సమర్పించనుంది. ఇంకా, గ్రామ అభివృద్ధి కమిటీల పనితీరు, బీసీ కులాలపై పణజల ఆగడాలపై ప్రత్యేక అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలని, కులగణన వివరాలను కమిషన్‌కు అందజేయాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిని కోరనుంది. ఇక ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించిన బీసీ కమిషన్, “రాష్ట్ర ప్రభుత్వం మతపరంగా కాకుండా, పూర్తిగా సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకే రిజర్వేషన్లు కల్పిస్తోంది” అని స్పష్టం చేసింది. బిసి ఈ కేటగిరీలోనూ ఇదే ప్రమాణాలు వర్తిస్తున్నాయని కమిషన్ వివరించింది.

# పోటీలకు ఆహ్వానం..!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ సెక్రెటరీ మీర్ వహజ్ ఖాన్ మాట్లాడుతూ ఈనెల 10 తేదీన అస్మిత వుమెన్ తైక్వాండో లీగ్ 2025, హైద్రాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని దీనికి తైక్వాండో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా తెలిపారు. ఇందులో క్రీడాకారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని మరియు వ్యక్తిగత దరఖాస్తును కూడా సంబంధిత నిర్వహకులకు ఈనెల 8వ తేదీలోపు అందచేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు మాస్టర్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి, విజయ్ కుమార్, నరసింహ మొదలగువారు పాల్గొన్నారు.

# నాలాపై ఉన్న ఆక్రమణలను తొలగించాలి

**మొదటి పేజీ తరువాయి :**

పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పనులు పూర్తవ్వగానే ఏళ్ళుగా నెలకొన్న సమస్య పరిష్కారమవు తుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,ఈఈ వెంకటేశ్వర్లు, జలమండలి జీఎం ప్రభాకర్,టౌన్ ప్లానింగ్, సయ్యద్,ఎలెక్ట్రికల్ ఏడీ కిషోర్,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి,నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ,గోపిలాల్ చౌహన్,కట్టా బలరాం, టిల్లు బాయ్,కాలనీ వాసులు వినోద్ తదితరులున్నారు.

# జోనల్ కమిషనర్ సాబ్ జర దేఖో

**మొదటి పేజీ తరువాయి :**చిన్నపాటి వర్షం వచ్చినా బజారులన్నీ చిత్తడి మయ మైన, సరైన విద్యుత్ సదుపాయం లేకపోయినా ఇప్పటివరకు ఓపికతో జీవనం సాగించామని తెలిపారు. మా గోడును అటు ప్రజాప్రతినిధులకు ఇటు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మేము జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నామా? లేక అడవిలో ఉన్నామా? అనే సందేహం మాకు కలుగుతుందన్నారు. పన్నులు కడుతున్నా ప్రభుత్వ పథకాలకు నోచుకొని దౌర్భాగ్యం అన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హస్తినాపురం డివిజన్లో మా కాలనీ ఉందని, ప్రజా అవసరాలకు ప్రభుత్వం కల్పించే బస్తీ దవ ఖాన, ప్రభుత్వ పాఠశాల ,కమ్యూనిటీ హాల్ ,అంగన్వాడి కేంద్రం వంటి పథకాలు మాకు కల్పించే సాహసం ఎవరు చేయకపోవడం మా దురదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది క్రితం కాలనీలో సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధమైన ఇప్పటివరకు నిధులు విడుదలై టెండర్లు ఖరారు కాకపోవడం అనేక సందేహాలకు తావిస్తుందని ఆరోపించారు. డివిజన్ కు చిట్టచివరి కాలనీ కావడమే మేము చేసుకున్న పాపమా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. **కాలనీలో ఎటు చూసినా చెత్త కుప్పలే....** ఆరోగ్య పరిరక్షణకు ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత ప్రధానం. కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచడం శానిటేషన్ సిబ్బంది కర్తవ్యం. కానీ ఖాద్రి కాలనీలో ఎటు చూసినా గుట్టలు గుట్టలుగా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. వారాల తరబడి నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతూ కాలనీవాసులు రోగాల బారిన పడే సందర్భాలు అనేకమని వారు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా శానిటేషన్ పై అనేకమార్లు ఫిర్యాదులు చేసినా సిబ్బంది సహకరించట్లేదని ఆరోపించారు. ఇక మా సహనం నశించిందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమస్యలను పట్టించుకోని మౌలిక సదుపాయాలు కల్పించకపోతే మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అబ్బాస్, సలీం ,మజీద్ ఖాద్రి, సిరాజుద్దీన్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో విధులు నిర్వహించిన నగర ట్రాఫిక్ పోలీసులు-హైడ్రా సిబ్బంది

**మొదటి పేజీ తరువాయి :** మరమ్మతు పనులు చేపట్టి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. ప్రధానంగా లంగర్‌హౌజ్, నానల్‌నగర్,కె.సి.పి. జంక్షన్లలో నగర ట్రాఫిక్ పోలీసులు,హైడ్రా సిబ్బంది సంయుక్తంగాకల్సి మరమ్మతు పనులు చేపట్టి,ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

# బ్రహ్మకుమారి వారి రాఖీ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్లో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరై వేడుకలను ప్రారంభించారు. రాఖి బంధాలను కలుపుతుందని అన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సభ్యులు కార్మికులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి అంజలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పిఓసిఎస్‌వో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకురాలు లలిత కామేశ్వరి అధ్యక్షతన ట్రస్టు సభ్యులు సమావేశమై విద్యార్థి సుభోదయ హై స్కూల్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్ పాఠశాలలో ఒక ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రెండు విభాగాలుగా సాగింది।ప్రాథమిక విద్యార్థులకు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" గురించి, ఉన్నత తరగతుల విద్యార్థులకు పిఓసిఎస్‌వో చట్టంపై అవగాహన కలిగించే సెషన్.ప్రాథమిక విద్యార్థులకు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" సెషన్

ఈ సెషన్‌లో చిన్నారులకు శరీర భద్రత, మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడా గురించి వివరించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, ప్రశ్నలు అడిగారు, తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ తరహా చైతన్య కార్యక్రమాలు సమాజంలో పిల్లలపై జరుగుతున్న నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంతో అవసరం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగకరంగా భావించారు.ఉన్నత తరగతుల విద్యార్థులకు పిఓసిఎస్‌వో చట్టంపై అవగాహన ఈ సెషన్‌లో విద్యార్థులకు పిఓసిఎస్‌వో చట్టం గురించి, దాని ముఖ్యాంశాలు, భద్రతా చర్యలు, నేరాలను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఇది కేవలం అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకు కూడా వర్తించేది అనే అంశాన్ని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. అబ్బాయిలు తమ ప్రవర్తన, మానసిక స్థితి, ఇతరులతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడం ద్వారా సమాజంలో సురక్షిత వాతావరణం ఏర్పడుతుంది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం కలిగించడంలో, భద్రతపై అవగాహన పెంచడంలో, సమాజాన్ని మరింత సురక్షితంగా మార్చడంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ స్థాపకురాలు లలిత కామేశ్వరి, స్వచ్ఛంద సేవకురాలు ప్రణీత, మేఘనా, ప్రియాంక తమ సేవతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పోచమ్మ దేవాలయం పున : నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : పోచమ్మ తల్లి దీవెనలతో దేవాలయ నిర్మాణ పనులు బ్రహ్మాండంగా సాగాలని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులల్లో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ అమ్మవారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అమ్మ దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి,



బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి బీరప్ప నగర్ టెంపుల్ రోడ్, జగద్గిరి నగర్ రోడ్ నెం.1 కాలనీలలో సుమారు 25.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీ వీ స్వామీ కవితావిక- కవిత్వం ఆవిష్కరణ..!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రేలంగి నరసింహారావు సినీ దర్శకులు కొలకలూరి మధు జ్యోతి ఉమా శశి కడియాలా ప్రభాకర్ రావు ఉమ్మడిసింగు రాఘవ రావు దా.లలిత వాణి అతిధులుగా పాల్గొన్నారు.కవితావిక – కవితా సంపుటి రచన చేసిన కవి టీవీ స్వామీ ఈ సాహితీ సభలో పాల్గొన్నారు.తిరుమల వెంకట స్వామి కవి కవిత్వం వెల్లువై వస్తుంది.సెల్ వచ్చాక కవిత్వం పెరిగిందని అన్నారు బైసా దేవదాసు సభాధ్యక్షులు.లైకుల కోసం కవిత్వం రాయడం సరికాదన్నారు.టీ వీ స్వామి సాహితీ సభలకు హాజరవుతూ మంచి సాహిత్యాన్ని అందిచారని బైసా అభినందించారు.పుస్తకాన్ని రేలంగి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేలంగి నరసింహారావు మాట్లాడుతూ మానస ఆర్ట్ థియెటర్స్ చేస్తున్న కళా సాహితీ సేవ గొప్పదని అన్నారు.కళాకారులు చివరి ఊపిరివరకు తమ అభిరుచిని కొనసాగిస్తారని రేలంగి అన్నారు.సంప్రదాయలను సమాజం మరచిపోవద్దని అన్నారు.మార్పు తెచ్చే కవిత్వం స్వామీ రాసారని ఆయన ప్రశంసించారు.ఆచార్య ఉమా శశి మాట్లాడుతూ స్వామికి సాహిత్యం ఇష్టమని అన్నారు.ఆయన నిజాలు రాసారని అన్నారు.నాటి సినిమాలు కళాఖండాలని గురువు స్వామి రాసిన కవిత్వం అక్షర



సత్యమన్నారు.మానవత్వమే మనిషి గొప్పతనానికి నిదర్శమన్నారు. చదువు నేర్పినవారు సీతాకోక చిలుకలని కవి అనడం బావుందన్నారు.కుల మత భేధాలు లేని నవ సమాజాన్ని కవి కలగన్నాడని ఆచార్య ఉమా శశి పేర్కొన్నారు.మధుజ్యోతి మాట్లాడుతూ ఈ కవిత్వాన్ని అంకితం స్వీకరించడం ఆనందగా ఉందన్నారు. కవిని ప్రశంసించారు.

## ఆరాధన 31వ వార్షికోత్సవం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆరాధన కల్చరల్ అసోసియేషన్ 31వ వార్షికోత్సవం జరిగింది..9మంది వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులకు పురస్కారాలను ప్రధానం చేశారు.డా. ఎస్.రఘు చిక్కా రామదాసు పురస్కారం ఖాజావలికి దువ్వాడ రామారావు పురస్కారం జి.సత్యనారాయకు వైకే నాగేశ్వర్ రావు పురస్కారం నిర్మలా ప్రభాకర్ గుదిబండి వెంకట రెడ్డి స్మారక పురస్కారం వల్లీ శర్మకు సంగీత గురు పురస్కారం అయోధ్యారెడ్డి కి పాత్రికేయ పురస్కారం రాధారాణి కి లలిత సంగీత పురస్కారం శివాని రెడ్డి నాట్య పురస్కారం సంజన రెడ్డి నాట్య పురస్కారం- ప్రధానం చేసారు. సంస్థ వ్యవస్థాపకులు లోకం క్రిష్ణయ్య ఈ వేడుకను నిర్వహించారు..జస్టిస్ భాషా నవాజ్ ఖాన్ మల్కాజ్ గిరి కోర్టు న్యాయ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జి.హనుమంత రావు లంక లక్ష్మీనారాయణ డా. ఉమర్ ఖాన్ వి.వెంకట్రావు భాస్కర్ గుప్త చలపతి ములుగు శివ జ్యోతి అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్భంగా లలితారావు సమర్పణలో సినీ సంగీత విభావరి జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన ముగ్గురు వ్యక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ఇందిరా పార్క్ చౌరస్తావద్ద మధ్యాహ్నం 12.00 గంటలనుంచి 1.00 గంటలవరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ముగ్గురు వాహనాదారులు పగలుసైతం మద్యం సేవించి డ్రైవింగ్ చేసినట్లు తమ తనిఖీలో పట్టుబడినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో పట్టుబడిన ముగ్గురిమీద కేసులు నమోదు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ జన్మదిన వేడుకను బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ గురువారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు, వివిధ కాలనీల ప్రజలు ఆయన ను కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ జగదీష్ గౌడ్ కేక్ కట్ చేసి పరస్పరం తినిపిం చుకున్నారు. ఆయన రానున్న రోజుల్లో ప్రజ ల ఆశీస్సులతో మరో మారు విజయం సాధిం చి, మల్కాజిగిరి ప్రజలకు తన సేవలందించా లని ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, మారుతీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# గణితం, సైన్స్‌పై భయాన్ని పోగొట్టిన గీతం విద్యార్థులు

## కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యాస కార్యక్రమాల ఏర్పాటు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : లెక్కలు, సైన్స్ అంటే పిల్లల్లో సహజంగా ఉండే భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచేలా గీతం విద్యార్థులు కృషి చేశారు. సంగారెడ్డి జిల్లా, కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం గురువారం అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి. నరసింహ స్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి మార్గదర్శనం, పర్యవేక్షణలో జొన్నాడ విశాల్ భరద్వాజ్, ఆయన బృంద సభ్యులు జంగం విశాల్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్రాతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు గణితం, సైన్స్ ను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ఆనందించదగినదిగా చేయడంపై ఈ బృందం దృష్టి సారించింది. విద్యార్థుల దృక్పథాలు, భయాలను అర్థం చేసుకోవడానికి వారితో ముఖాముఖి నిర్వహించి, రోజువారీ జీవితంలో లెక్కలు, సైన్స్ యొక్క ఔచిత్యాన్ని చాటేలా ప్రదర్శనలు, శీఘ్ర గణన పద్ధతులతో కూడిన అభ్యాసాలతో సహా అనేక కార్యకలాపాలను నిర్వహించారు. వీటిలో గుణకార సత్వర మార్గాలు,భాగాహార ఉపాయాలు, భాగహార నియమాలు, అలాగే చతురస్రాలు, వర్గమూలాలు, ఘనాలు, ఘన మూలాలను గణించడానికి చిట్కాలను చెప్పి, విద్యార్థులతో ఆచరింపజేశారు.ఇవేగాక, క్విజ్ పోటీతో పాటు ఉల్లాసమైన ప్రశ్నోత్తరాల రౌండ్ నిర్వహించి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేలా చేశారు. సాధ్యమైన చోటల్లా ఆచరణాత్మక ప్రదర్శనలను చేర్చి, విద్యార్థులకు దృశ్యమానంగా వివరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థుల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించడమే గాక, విద్యార్థులకు ప్రేరణాత్మక అనుభవంగా నిరూపితమైంది. గణితం, విజ్ఞాన శాస్త్రాన్ని విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోవడానికి, వారి మనస్సులలో భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచడానికి ఈ కార్యక్రమం దోహదపడింది అనడంలో అతిశయోక్తి లేదు.

# పలు శుభకార్యాలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానం

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజుని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని



కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్టీపీ పునరుద్ధరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ ,శాంతి నగర్ కాలనీల మధ్యలో ఉన్న ఎస్టీపీ లైన్ లో తలెత్తిన సమస్యల పునరుద్ధరణ పనులను గురువారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, "కాలనీలో మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని , ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. వాటిని మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. సీవరేజ్ సమస్యలపై.. నిత్యం పొంగే మ్యాన్ హోళ్లు గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, మురుగు నీటిని ఎస్టీపీల ద్వారా శుభ్రం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.అయితే సమస్య మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రతి కాలనీలో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు నాగరాజు,ఓ. వెంకటేష్, అక్బర్ ఖాన్,ఎల్లమయ్య,నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి,అవినాష్ రెడ్డి, రాజు,యశ్వంత్, రాహుల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నందినగర్ లోని ఆయన నివాసంలో గురువారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు తో పాటు శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముందుగా వారు ఉద్యమ కారులు నాగరాజు,పి వై రమేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని ఇప్పటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. ప్రజల్లోనే ఉంటూ బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరించాలని, అంతేకాకుండా వారికి ఏదైనా సమస్యలు ఎదురైనా పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ తెలిపారు.కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు,వీణవరం సిందూ ఆదర్శ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా,రంగారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్,వాలా హరీష్ రావు,బద్రయ్య,మిద్దెల మల్లా రెడ్డి, సతీష్ రావు శ్రీనివాస్ గౌడ్, బాబూమియా, శ్రీకాంత్ ముదిరాజ్, పురుషోత్తం యాదవ్, రోజా రామకృష్ణ, కిరణ్ యాదవ్, శ్రీనివాస్, శ్రీకాంత్ వెంకటేష్ యాదవ్, సుబ్బరాజు, సంజీవ రెడ్డి అల్లావుద్దీన్ పటేల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద భక్తుల ఆందోళన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని తొర్రూరు ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న బాల త్రిపుర సుందరి సమేత శివాలయం పై రహదారి విస్తరణ పనులకు అధికారులు మెజర్మెంట్, మార్కింగ్ వేయడంతో ఆలయ పూజారులు, భక్తులు గురువారం ఆందోళన చేపట్టారు. అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మార్కింగ్ చేశారని వారు ఆరోపించారు. హైవే అధికారులు ఆలయాన్ని కూల్చివేస్తామని అన్నట్లుగా వారు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ వివాదానికి పరిష్కారం చూపాలని భక్తులు కోరారు.

# రోడ్డు పక్కనే కనిపించని ప్రమాదం..!



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ నుండి గుంటూరు వెళ్ళే ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా గుంతలు ఉన్నాయి. ముఖ్యంగా శ్రీకృష్ణ దేవాలయం ముందు నుంచి పక్కనే ఉన్న సబ్ స్టేషన్, డిగ్రీ కాలేజ్ ప్రహరీ వరకు రోడ్డుపక్క నుండి గుంతలు ఉండగా, ఈ ప్రాంతాలు ప్రమాదకరంగా మారాయి. చెట్లు, పొదలతో గుంతలు నిండిపోయి ఉండడంతో రాత్రి సమయంలో వెళ్లే ప్రయాణికులకు తెలియకుండా, గుర్తుపట్ట రాకుండా ఉన్నాయి. గతంలోనూ ఈ ప్రాంతంలో వాహనదారులు ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా ఉన్నాయి. జిహెచ్ఎంసి అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని, చెట్లు పొదలను తొలగించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రతిరోజూ శుద్ధమైన పాలు తాగితే ఆరోగ్యానికి పునాది




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పాల తాగడం ఆరోగ్యానికి మంచిదన్న మాట వందలాది సంవత్సరాలుగా వినిపిస్తున్నా, ఇప్పుడు కూడా అదే నిజం. శుద్ధమైన పాలు ప్రతిరోజూ తాగితే శరీరానికి ఎన్నో రకాల లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ సరఫరా చేస్తున్న పాలు శుద్ధతకు మరోపేరు అంటున్నారు వినియోగదారులు. పాలలో సహజంగా ఉండే కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డీ వంటి పోషకాలు ఎముకలను బలంగా ఉంచి, కండరాల నిర్మాణానికి తోడ్పడతాయి. ఇది చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ అవసరం. రోజూ ఒక గ్లాస్ పాలు తాగడం ద్వారా శక్తి, స్ఫూర్తి, చురుకుదనం పెరుగుతాయన్నది వైద్యుల అభిప్రాయం.ఇటీవల తలెత్తుతున్న ఎనర్జీ డ్రింకులు, జ్యూస్‌లతో పోలిస్తే పాలు మెల్లగా, స్థిరంగా శక్తిని అందిస్తాయి. ఇందులో ఉండే బీ12, రైబోఫ్లావిన్ లాంటి విటమిన్లు మెదడు పనితీరును మెరుగుపరచి, చదువులోను, పనిలోను ఏకాగ్రత పెంచుతాయంటున్నారు ఆహార నిపుణులు. పాలలోని సహజ మాగ్నీషియం, బీ విటమిన్లు, విటమిన్ డీ వంటివి మన మనసును శాంతంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు వెల్లడించాయి. అలసట, ఉద్వేగాలు, ఒత్తిడిని తగ్గించడంలో పాలు సహాయపడతాయని తేలింది. అంతే కాదు, విటమిన్-ఎ, జింక్, సెలీనియం వంటి సూక్ష్మపోషకాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శుద్ధమైన పాలు తాగే వారికి తక్కువగా జలుబు, ఫీవర్ వంటి వ్యాధులు రావచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఎక్కువకాలం నిల్వ ఉండేలా చేయడానికి కలిపే స్టార్చులు, సింథటిక్ థికెనర్లు లాంటి పదార్థాలు లేకుండా, సహజ రీతిలో పాలను అందిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్ పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. రైతు నుంచి వినియోగదారుల ఇంటివరకు ప్రతీ అడుగు శుద్ధతతో కూడినదిగా ఉండేలా సంస్థ కృషి చేస్తోంది. ప్రతిరోజూ ఒక గ్లాస్ శుద్ధమైన పాలు తాగడాన్ని అలవాటుగా చేసుకుంటే, ఆరోగ్యం పటిష్ఠంగా ఉండటమే కాదు, మానసికంగా కూడా ప్రబలంగా నిలవచ్చని నిపుణుల సూచన. తల్లిదండ్రుల నుంచి పిల్లల దాకా కుటుంబం మొత్తం ఈ ఆరోగ్యకరమైన అలవాటు పాటిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని వారు పేర్కొన్నారు.

# కాలనీలో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదు : మాజీ కార్పొరేటర్ పద్మానాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ ఖాద్రీ కాలనీ లో మాజీ కార్పొరేటర్ పద్మా శ్రీనునాయక్ గురువారం కాలనీ నాయకులతో కలిసి నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో కాలనీలో 2 కోట్ల 27 లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్లు, 25 లక్షల రూపాయలతో బిటి రోడ్, డ్రైనేజ్ లైన్లు, 100 విద్యుత్ స్తంభాలు, లైట్లు, 2 ట్రాన్స్‌ఫార్మ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలనీలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ప్రజాప్రతినిధులు ,అధికారులు కాలనీ అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. సిసి రోడ్లను ఎమ్మెల్యే సిఫార్సు చేసిన కూడా జోనల్ కమిషనర్ మంజూరు చేయకుండా 1 సంవత్సరం నుంచి కాలయాపన చేస్తున్నారు. అలా చేయకుండా సిసి రోడ్ల టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి , మాజీ వార్డు కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, గోపాల్ నాయక్, మహమోద్, జమీర్, అబ్బాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా సంప్రోక్షణ సహిత పవిత్రోత్సవం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ, శుద్ధ త్రయోదశి తేది 07 గురువారం రోజున శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ సంప్రోక్షణ సహిత పవిత్రోత్సవం. దాతలు వసంత మనోహర్ ఉమాదేవి దంపతులు ఆధ్వర్యంలో ఉదయం 8.00 గంటలకు విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మూర్తి కుంభ ఆరాధన, అష్టోత్తర శత కలశ ఆరాధన, మూల మంత్ర, మూర్తి మంత్ర జితంతాది స్తోత్ర ప్రాయశ్చిత్త హవనం అనంతరం స్వామి వారికి అభిషేకం, పవిత్ర అలంకారం. ఆలయ సంప్రోక్షణ, లక్షతులసి పూజ నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం స్వామివారి పురవీధులలో పల్లికి సేవ దేవాలయ సంప్రోక్షణ మరియు పవిత్రోత్సవం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ లింగారెడ్డి దంపతులు, కోశాధికారి ఒక్క లంక శ్రీనివాసరావు లు స్వామివారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేందర్ రెడ్డి, పార్థి శ్రీనివాస్,సంతోష్, రమేష్, పాలుగోన్నారు.

# తన పెళ్ళికి రావాలని 'కేటీఆర్'ను ఆహ్వానించిన 'శివశంకర్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తన పెళ్లికి రావాలని కోరుతూ బీఆర్ఎస్ యువ నాయకుడు మోనార్ శివశంకర్ రావు గురువారం, మాజీమంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి పెండ్లిపత్రిక ను అందజేశారు. ఈ నెల 13 వ తేదిన మౌలాలి మనీషా గార్డెన్స్ లో తన ఏకైక కుమారుడు మోనార్ శివశంకర్ రావు, నాగప్రీతితో జరగబోయే వివాహనికి హజరై వధూవరులను ఆశీర్వదించాలని శివశంకర్ తండ్రి, తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యానంద్ రావు కేటీఆర్ ను ఆహ్వా నిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అమీనుద్దీన్, హబీబుద్దీన్, ఆదినారాయణ, సాధిక్, గౌలీకర్ దినేష్ కుమార్, సందీప్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# జవహర్ నగర్ కమ్యూనిటీ హాలు పునర్నిర్మాణం పనుల కోసం .!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధిలో భాగంగా పునర్నిర్మాణం పనుల కొరకు సుమారు రూ: 26 లక్షల నిధులను కేంద్ర మం త్రి జి.కిషన్ రెడ్డి సహకారం తో జీ హెచ్ ఎమ్ సీ నిధులు మంజూరు చేసింది అని. అయినా అధికారులు పనులు ప్రారంభించక పోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఈ సందర్భంగా గురువారం కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో కమిటీ సభ్యులు, అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ అధికారుల పై మండిపడ్డారు.సమావేశానికి హాజరైన డిప్యూటీ కమిషనర్ రామానుజన్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్లు ట్లాడుతూ మరో 15 రోజుల్లో కమ్యూనిటీ హాల్ రినోవేషన్ పనులు ప్రారంభిస్తామని, అందుకు అన్ని చర్యలు పూర్తి అయ్యినట్లు అధికారులు కార్పొరేటర్ గారికి వివరించారు.కార్పొరేటర్ నివేదిక ప్రకారం త్వరలో స్థానికులకు శుభకార్యాలు,ప్రభుత్వ మరియు ఇతరాత్ర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుగుణంగా, సకల సౌకర్యాలతో జవహర్ నగర్



కమ్యూనిటీ హాల్ రిన్నొవేషన్ పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ గారి కి హామీ ఇచ్చారని అన్నారు.కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు, జవహర్ నగర్ వ్యాయామశాల,ఆటస్థలము మరియు కళ్యాణ మండప పరిరక్షణ కమిటీ అధ్యక్షులు నెర్నెట్ల మల్లేష్,కమిటీ సభ్యులు గుండు సురేందర్, మహేందర్, ఎం.కృష్ణ, జగదీష్, దినేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జస్మత్ పటేల్‌ను సత్కరించిన లవ్ ఫర్ కౌ సభ్యులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశాఖపట్నం గుజరాతి సమాజ్ సంస్థ చైర్మన్ గా నియమితులైన జస్వంత్ పటేల్ ను లవ్ ఫర్ కౌ సేవా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. గురువారం హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ భవనంలో లవ్ ఫర్ కౌ సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వారు మాట్లాడారు. జస్మత్ పటేల్ గత రెండు దశాబ్దాలుగా తాను చేస్తున్న సామాజిక సేవలతో అందరికి సుపరిచితుడు అని అన్నారు. పాత దేవాలయాల పునరుద్ధరణ, గోశాలల నిర్మాణం, జంతు సంరక్షణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నాడని అన్నారు. ఈయన సేవలకు గాను 2023 గోరత్న జాతీయ అవార్డు, హిందూ రత్న పురస్కారం వంటి అవార్డులు వరించాయని కొనియాడారు. అంతేకాకుండా పలు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు సైతం తనునువరించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుజరాతి సమాజ్ నేత గోవింద్ రాటి, మహేష్ అగర్వాల్, అఖిలభారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి కమలేష్ , టీటీడీ హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు అచ్యుత రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు

# అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: డిఎస్ఆర్ గ్రూప్ మద్దతుగల లగ్జరీ రియల్ ఎస్టేట్ గమ్యం జూబ్లీ హిల్స్‌లోని ద వరల్డ్ ఎక్స్పీరియన్స్ కేంద్రం లోగురువారం అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఫ్యాషన్ అభిమానుల కోసం ఇక్కడ సంస్కృతి, వాణిజ్యం క్యూరేటెడ్ జీవనశైలి ను ప్రతిబింబించే లా ప్రత్యేకమైన అజియో లక్సే ప్రివి షోకేస్‌ను ఉదయం 10 నుండి 8 గంటల వరకు నిర్వహించింది. వీటిలో బొట్టెగా వెనెటా, వెర్సాస్, బ్యూటీ స్టూడియోలు, సెల్ఫ్ పోర్ట్రెయిట్, జిమ్మీ చూ, డిస్క్వారేడ్ 2, బెనెడెట్టా బ్రజిచెస్, కల్ట్ గియా పామ్ ఏంజెల్స్-ఒకే రూఫ్ కింద ఇక్కడ ఏర్పాటు చేశారు.జూబ్లీ హిల్స్ నడిబొడ్డున ఉన్న ద వరల్డ్ లో ఇది అర్థవంతమైన సహకారాలు మరియు ఒక రకమైన అనుభవాల ద్వారా పట్టణ లగ్జరీని పునర్నిర్వచించటానికి ప్రసిద్ధి చెందింది. 14 ఎకరాలలో, 13,000 చద రపు అడుగుల ఉబెర్ లగ్జరీ హోమ్స్, తొమ్మిది స్వయం నిరంతర టవర్లు, 500,000 చదరపు అడుగులకు పైగా క్యూరేటెడ్ జీవనశైలి సౌకర్యాలు ఉన్నా యి. ఐకానిక్ ఆర్కిటెక్చర్, ఒక శక్తివంతమైన సెంట్రల్ ప్లాజా మరియు కళ, ఫ్యాషన్, ఆహారం మరియు రూపకల్పన కోసం అంకితమైన మండలాలతో, ఈ స్థలం హస్తకళ, ఆవిష్కరణ మరియు సంస్కృతిని జరుపుకునే డైనమిక్ కాన్వాస్‌గా పనిచేస్తుంది.అనుభవజ్ఞులైన ఫ్యాషన్-క్యూరీ దుకాణదారుల కోసం, ఈ ఒక్క రోజు ఈవెంట్ గ్లోబల్ స్టైల్‌లో అత్యుత్తమమైన కార్యక్రమంగా దీన్ని తీర్చిదిద్దారు.

# అంబర్ నగర్‌లో అనుమతులు లేని నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే వారాసిగూడ, అంబర్ నగర్‌లో ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అంబర్ నగర్‌లో పాత భవనంపై ఎటువంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళుగప్పి ఇష్టానుసారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. వెంటనే ఆ భవనంపై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# హయత్ నగర్‌లో భారీ వర్షం




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉదయం నుండి ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు సాయంత్రం చల్లని గాలులు రావడంతో కొంత ఉపశమనం పొందారు. రాత్రి 7 గంటల నుంచి ప్రారంభమైన వర్షం ఈదురు గాలులతో భారీగా కురిసింది. దీంతో రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షం ఒక్కసారి కురవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు వర్షం పడుతుందని ఆగిపోగా, తగ్గకపోవడంతో గంటల కొద్ది వేసి చూడాల్సి వచ్చింది. కాగా, భారీ వర్షాల దృశ్య ప్రజలు బయటకు రావద్దని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు.

# ఢిల్లీలో కేంద్రం మంత్రిని కలిసిన కేశ బోయిన శ్రీధర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని బిజెపి సెంట్రల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని శాస్త్రి భవనంలో తాన అభిమాన నాయకుడైన కిషన్ రెడ్డిని కలిసే అవకాశం లభించడం తనకు ఆనందంగా ఉందన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా దేశవ్యాప్త పేరు గడించిన కిషన్ రెడ్డి ,తమకు ఆదర్శమని ఆయన కొనియాడారు.

# ఎఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు

## లిఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని, ఆగస్టు 10 నుండి 30 తేది వరకు జరిగే ఎఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు.గురువారం హిమాయత్ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8500 వేయిల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార నరేష్, బానోత్ రఘురాం, గ్యార క్రాంతి, సి. రాజు, కాసోజ్ నాగజ్యోతి,బరిగేలా వెంకటేష్, రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, మచ్చ రమేష్, మురళీ కృష్ణ, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, భాషబోయిన సంతోష్,అజిత్, చైతన్య యాదవ్, కుమ్మరి సాగర్, ప్రీతమ్, పార్థసారథి, పవన్,నెల్లి సత్య, ప్రణీత్ గౌడ్, ప్రవీణ్, వి. ఆంజనేయులు, బి. ప్రేమ్ కుమార్, దినాకర్,కైలాస్,కేశవ్,అక్రమ్ వెంకటేష్,అనిల్, హరీష్,దత్తు రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక జంటల కోసం ఆకెరా నుంచి 2025 కొత్త పెళ్లి ఉంగరాల కలెక్షన్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రముఖ ల్యాబ్ గ్రోన్ డైమండ్ నగల బ్రాండ్ ఆకెరా, ప్రేమను సంప్రదాయంగా కాకుండా స్వేచ్ఛతో ఎంచుకునే నేటి జంటల కోసం "లవ్ ఈజ్ ఏ చాయిస్" అనే భావనతో 2025 పెళ్లి ఉంగరాల ప్రత్యేక సేకరణను విడుదల చేసింది. ప్రేమ అనేది అనివార్యమా, ఏర్పాటా అనే భావనలకు భిన్నంగా, పరస్పర ఎంపికగా ప్రేమను చూసే ఆధునిక జంటలకు ఈ కలెక్షన్ అంకితం. ఆకెరా సీఈఓ లిసా ముఖేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రేమ ఒక ఎంపిక, దానిని సూచించే ఉంగరమూ అదే తరహాలో భావోద్వేగంతో ఎంపికవాలి" అన్నారు. హార్ట్ %�డ% అరోస్ సొలిటైర్ కటింగ్‌తో అత్యుత్తమ మెరుపు, సమతుల్యత కలిగిన డైమండ్లు, పెళ్లి ఉంగరాల్లో వినియోగించి, ప్రతి ఉంగరంలో షాంక్ భాగంలో 1 సెంట్ బ్లూ డైమండ్‌ను "ఇటర్నల్ కంపాస్"గా ప్రతీకాత్మకంగా అమర్చడం ఈ కలెక్షన్ ప్రత్యేకత. ఈ కలెక్షన్‌లో నిశ్చితార్థ ఉంగరాలు, ప్రపోజల్ రింగ్స్, కపుల్ బ్యాండ్లు, పురుషుల ఉంగరాలు ఉన్నాయి. ప్రతి ఉంగరం అధిక మన్నిక, ధరించడానికి సౌలభ్యం కలిగిన కంఫర్ట్-ఫిట్ డిజైన్‌తో తయారు చేయబడి,




రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉండేలా ఉంది. ఆకెరా వాడే డబుల్ ప్రాంగ్ మౌంట్స్, హిడెన్ హాలోస్, సర్ప్రైజ్ డైమండ్స్ వంటి ప్రత్యేకతలు ప్రతి నగలో నైపుణ్యాన్ని చాటుతున్నాయి. బ్లూ డైమండ్ ప్రాచీన సముద్రయాన గాథల నుంచి ప్రేరణ పొంది, ఒక అంతరంగిక భావోద్వేగ దిశను సూచించే సంకేతంగా రూపుదిద్దుకుంది. పురుషుల కోసం ప్రత్యేక డిజైన్లు, వ్యక్తిగతతకు ప్రాధాన్యం ఇచ్చే ఈ కలెక్షన్ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్ స్టోర్లలో మరియు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. ఆకెరా అంటే బాస్క్ భాషలో ఎంపిక అని అర్థం, అదే తత్వంతో ల్యాబ్ గ్రోన్ డైమండ్ నగల్లో మహిళలకు రాజీ లేకుండా ఎంపిక చేసే స్వేచ్ఛను అందించే బ్రాండ్‌గా ఆకెరా ముందుకు సాగుతోంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నూతన బిల్లులను మరియు ప్రస్తుత 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించే ఆర్డినెన్సులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలంటే రిజర్వేషన్ల పెంపు అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం నూతనంగా రూపొందించిన ఈ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వమే కాదు, బీసీ సంఘాలు కూడా గట్టిగా మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. "నూతన భారత నిర్మాణంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాల్సిన సమయం ఇది," అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మామిడి మాధవి, కాంగ్రెస్ కార్యకర్తలు షకీలా బేగం, వనజ, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల మద్దతుతో బీసీల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతామని వారు స్పష్టం చేశారు. ప్రముఖ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విధానాలు చారిత్రకమైనవని పేర్కొన్నారు. కేంద్రం వెంటనే బిల్లులను ఆమోదించకపోతే రాష్ట్రస్థాయిలో ఆందోళనలు మొదలవుతాయని హెచ్చరించారు.

# సఫిల్ గూడ చెరువు వద్ద గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: త్వరలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన వివిధ పనులను గురువారం ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న నూత న బోర్ పనులను ప్రారభించారు. అదే విధం గా చెరువు క్లీనింగ్ పనులను మొదలు పెట్టా రు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ఏ మాత్రం అలసత్వం చూప వద్దని కార్పొరేటర్ శ్రవణ్, అధికారులకు సూచించారు. తప్పకుండా ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తామని, పూర్తి బాధ్యత తానే తీసుకుంటా అని డిఈ మహేష్ అన్నారు. ఈ చెరువులో బేబీ పాండ్ లోని నిలువ నీరు మోటార్ పెట్టి తీసి వేయ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఈ నవీన్, రమేష్, రవి, నందుయాదవ్, మురళి గౌడ్, మాధవ్ యాదవ్, సతీష్, జై శ్రీరామ్ వేణు, ప్రసాద్, క్రాంతి, శ్రీనివాస్, రాధే శ్యామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా. రత్నప్రసాద్‌కు సత్కారం..!!




ముషీరాబాద్ , మేజర్‌న్యూస్ ఃనగరానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి డ ఆ.ఎలిపి రత్నప్రసాద్‌కు బెంగుళూరులో సత్కారం జరిగింది. బెంగుళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ నిర్వహించిన సీనియర్ ప్రొఫెసర్ తెలుగు శాఖ అధ్యక్షులు 'ఆచార్య కే.ఆశాజ్యోతి సాహిత్యం-సమాలోచనము' అంతర్జాతీయ సదస్సులో ప్రభుత్వ సిటీ జూనియర్ కళాశాల హైదరాబాద్ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఎలిపి రత్నప్రసాద్ పాల్గొన్నారు. 'ఆచార్య కే.ఆశాజ్యోతి రచనలు-భాషా శైలి' అనే అంశంపై ఆయన పత్రసమర్పణ చేసారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎం.జయకరశెట్టి,సీనియర్ ప్రొఫెసర్ తెలుగు శాఖ (తెలంగాణ విశ్వవిద్యాలయం )అధ్యక్షులు ఆచార్య కే.లావణ్య చేతుల మీదుగా డా.ఎలిపి రత్నప్రసాద్ ఈ సందర్భంగా సత్కారం పొందారు.

## లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతం నగర్ కు చెందిన అర్హులైన పలువురికి మంజూరైన సీఎంఆర్ చెక్కులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. లబ్ధిదారులైన కాల్వ రజితకు రూ 24,000, పాశం బాలమ్మకు రూ 16,500, కొట్టూరి సారిక రూ 31,000, నీలా రవీందర్ కు రూ 28,500,ఎండి రఫీకి రూ 36,000 చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, మేకల రాముయా ద వ్, బైరు అనిల్, రెబ్బవాసు, బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

### ఘనంగా నేడు వరలక్ష్మీ వ్రతం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిశాయి.వీటిలో భాగంగా ఉదయం యాగశాలలో ఋత్వికులు హోమాలు నిర్వహించారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపుతో అభిషేకించి చివరగా చందనం పూత పూశారు, ధూపదీప హారతులు నివేదించారు.

యజ్ఞ యాగాదులు చేసినప్పుడు ఏవైనా పొరపాట్లు జరిగితే చివరగా చేసే పూర్ణాహుతి కార్యక్రమంతో ఆ దోషం తొలగిపోతుంది. అలాగే శ్రీవారికి జరిగే ఉపదారాల్లో జరిగే దోషాలను తొలగించడానికి చేసే ఉత్సవాలు పవిత్రోత్సవాలు: ఈ పవిత్రోత్సవాలను దేవస్థానం వారు ఆగమ శాస్త్రం ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి విమాన ప్రదక్షిణంగా వెళ్లి ఆలయ ప్రవేశం చేయడంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. నేడు వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించనున్నారు. వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్టు ఏఈజ్ రమేష్ తెలిపారు భక్తులకు తాగునీరు అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని ఆదేశించారు.ఆస్థానమండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు.

# రూ 5 ల భోజన కేంద్రం ఏర్పాటు చేయవద్దు

● సుధానగర్ కాలనీ వాసుల అభ్యంతరం, నిరసన ● స్థానికులకు మద్దతు పలికిన కార్పొరేటర్

● ఈ కేంద్రాన్ని వేరే చోటుకు మార్చాలి : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సుధానగర్ కాలనీలో 5 రూపాయల భోజనం పథకం సెంటర్ ఏర్పాటు చేయవద్దని ఆ కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గురు వారం సుధానగర్ వి.వి.ఆర్ గార్డెన్ అపా ర్ట్మెంట్ వాసులు రూ 5 ల భోజనం పథకం సెంటర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆ కాలనీ లో నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను అడిగి తెలుసుకున్నారు. వారికి మద్దతుగా కార్పొరేటర్ కూడా నిరసన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, 5 రూపాయల భోజన కేంద్రం ఎవరికి అవసరం ఉందో ఆ ప్రాంతంలో మెయిన్ రోడ్డులో చౌరస్తాలో ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందన్నారు. అలా కాకుండా కాలనీలో లోపల ఏర్పాటు చేస్తే ఎవరికి దీని వల్ల ప్రయోజనం ఉండదు. ఈ కేంద్రం గురించి తెలిసే అవకాశం ఉండదన్నారు. కాలనీలలో ఉండే వారంతా స్విగ్గి,జొమాటో ఆర్డర్లు పెట్టు కునే వాళ్ళు, చదువుకుని ఉద్యోగాలు చేసే వాళ్ల నివాసం ఉంటున్నారు. ఇది గుర్తించి పేద, మధ్య తరగతి ప్రజలు అధికంగా ఉండే మౌలాలి , భరత్ నగర్, గాంధీనగర్ చౌరస్తా లవలో ఎక్కడైనా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ గారు సూచించారు. మల్కాజి గిరి సర్కిల్ ఏఎంహెచ్ ఓ, డిపార్ట్మెంట్ వాళ్లు ఏకపక్షంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకు నేందుకు కాలనీ లోపల స్థలాన్ని నిర్ణయించ డాన్ని కార్పొరేటర్ తప్పుపట్టారు. ఇకనైనా అధికారులు స్పందించి రూ 5 ల భోజన కేంద్రాన్ని ఈ కాలనీ నుంచి తొలగించి, వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

## అంబేద్కర్ 135వ జయంతి కళా ప్రతిష్టాపన పోటీ నిర్వహించిన హెచ్ఎండిఏ

### ప్రశంసాపత్రాలు , నగదు బహుమతులను విజేతలకు అందజేసిన హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ హమ్మద్

హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని, హైదరాబాద్ మెట్రోపాలిటన్ అభివృద్ధి సంస్థ (%ఎవీణూూ%) కళా ప్రతిష్ఠాపన పోటీని నిర్వహించింది. డా. అంబేద్కర్ యొక్క విలువలు మరియు వారిచెప్పిన వారసత్వానికి సృజనాత్మకమైన అర్థాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ పోటీని చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత వంటి అంశాలపై ఆధారిత కళా ఆలోచనలతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. అంతర్గత మూల్యాంకన ప్రక్రియలో ఐదు అత్యుత్తమ ప్రవేశాలు ఎంపికయ్యాయి. గురువారం రోజు జరిగిన సత్కార కార్యక్రమంలో హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ విజేతలకు ప్రశంసాపత్రాలు , నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ కి చెందిన పలువురు ప్రముఖ అధికారులు హాజరయ్యారు. విజేతల కల్పనలను అంబేద్కర్ మ్యూజియం మరియు విగ్రహ స్థలంలో శాశ్వత కళా ప్రతిష్ఠాపనలుగా అభివృద్ధి చేయనున్నారు. ఇవి డా. అంబేద్కర్ ప్రచారం చేసిన



విలువలకు ప్రతీకలుగా నిలిచేలా, మ్యూజియంలోని ప్రజలతో సంబంధాన్ని మరింత బలపరచేలా ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమం హెచ్ఎండిఏ పౌరసహభాగిత్వాన్ని ప్రోత్సహిస్తూ, యువతను అర్థవంతమైన ప్రజా ప్రదేశాల అభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యగా నిలిచింది. సంస్కృతిక వారసత్వాన్ని ఆదరించడంలోనూ, భవిష్యత తరాలకు ప్రేరణనివ్వడంలోనూ హెచ్ఎండిఏ తమ నిబద్ధతను నిరూపిస్తోంది.

## డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కె ఎన్క్లేవ్ కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు విభాగాల సంబంధిత అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ సంతోష్,ఎస్ ఆర్ పి కనక రాజు, కుర్మయ్య, శ్రీనివాస్, లింగయ్య, నవీన్,బి కె ఎనక్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎం సి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పద్మ, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జిహెచ్ఎంసి పలు విభాగాల సంబంధిత అధికారులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవం - 2025




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటివారం ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వారంగా జరుపుకుంటారు. దీన్ని ప్రోత్సహించేందుకు, అవగాహన పెంచేందుకు మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన వాక్ నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా. వరలక్ష్మీ, డా. పేరం పృథ్వీ, పిడియాట్రిక్స్ డా. రవీందర్ రెడ్డి, డా.జనార్ధన రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడి నియామకం

- నియామకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జీసీటిఏటీ) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను దేశవ్యాప్తంగా పూర్తిగా అందుబాటు-లోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, అప్పటి నుండి హైదరాబాద్ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. అప్పటి నుంచి ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి ప్రాక్టీస్‌ను కొనసాగిస్తున్నారు.

## సన్మానం



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, తమ శ్రమ తో, నైపుణ్యం తో, నిబద్ధతతో చేనేత కళ ని విశ్వవ్యాప్తం చేసి, చేనేత రంగంలో విశేష సేవలందించిన ప్రముఖులని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని బండారు దత్తాత్రేయ తెలిపారు. ఈ సందర్భంగా వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారి భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని దత్తాత్రేయ ఆకాంక్షించారు. అలాగే చేనేత కార్మికులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు- వన్నల శ్రీరాములు మాజీ ఏం ఎల్ ఏ, సుద్దాల అశోక్ తేజ పద్మశ్రీ చింతకింది మల్లేశం గోవర్ధన్ గజం అంజయ్య కందగట్ల నరసింహ గారు భోగ సరస్వతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్ మేజర్ న్యూస్

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్‌కు చెందిన కాంగ్రెస్ యువ నాయకులు గురు వారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వైస్ ప్రెసిడెంట్ ధర్మేష్ యాదవ్, యువ నాయకులు సంపత్ యాదవ్, భాను యాదవ్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరి మెడలో గులాబీ కండువాలు కప్పి, బీఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు ధర్మేష్ యాదవ్, యువ నాయకులు సంపత్ యాదవ్, భాను యాదవ్ మాట్లాడుతూ, మల్కాజిగిరి నియో జకవర్గం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎన లేని కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పని తీరు చూసి తాము బీఆర్ఎస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, పంజా శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లు అందజేత : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విధి నిర్వహణతో పాటు ఆరోగ్య పరిరక్షణ విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జీహెచ్ఎంసీ కార్మికులకు సూచించారు. నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి ,భారతి నగర్ డివిజన్ ల పరిధిలో జీహెచ్ఎంసీ ఎంటమాలజి సిబ్బందికి జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే,డీసీ శశిరేఖ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,ఎఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పీపీఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని, సిబ్బంది చేస్తున్న సేవలు వెలకట్టలేనివి ప్రశంసించారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పని చేస్తున్న కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి మాస్కులు, కొబ్బరినూనె, షూస్, శానిటైజర్లతో కూడిన కిట్లను అందజేశారు. కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రంగస్వామి పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకుంటే విజయం మీదే

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడానికి, ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకునేందుకు విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్ అవకాశాలను అందిపుచ్చుకుంటే విజయం మీదే అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. గురువారం 129 సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమృత నగర్ తండవాసుల త్వరలో సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,ఫతేనగర్ డివిజన్ అమృత నగర్ తండావాసుల త్వరలో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అందరూ కూడా ధైర్యంగా ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి సూచించారు...గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఇటీవల వరద ప్రభావానికి గురైన ఆశ్రయం పొందుతున్న కేపిహెచ్బిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా ఏదైతే కలెక్టర్ డీసీ కి, సంబంధిత రెవెన్యూ అధికారులకు అమృత నగర్ తండా లోని ఎవరైతే ఇబ్బంది పడుతున్నారో వారిని పరిశీలించి ఒక నివేదిక ఇమ్మనడం జరిగిందని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ త్వరితగతిన నిరుపేదలను ఆదుకునేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

## వరకాల ప్రమీల దంపతులకు ఘన సన్మానం



చార్మినార్, మేజర్ న్యూస్: భద్రావతి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ పాత నగరం లాల్ దర్వాజా రాజన్న బౌలి లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా శ్రీ భద్రావతి చేనేత సహకార సంఘం చైర్ పర్సన్ వరకాల ప్రమీల దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనంద్ గుప్తా మాట్లాడుతూ మారుతున్న కాలంలో చేనేత కార్మికులకు ప్రోత్సహం కరువైందని పేర్కొన్నారు. రకరకాల డిజైన్లు అద్భుతమైన వస్త్రాలను తయారు చేసే తెలంగాణ చేనేత కార్మికుల హస్త నైపుణ్యం ప్రపంచ ప్రసిద్ధి పొందిందని పేర్కొన్నారు. ప్రధానంగా పోచంపల్లి పట్టుచీరలు.. హైదరాబాద్ పాత నగరంలో చేనేత ఉత్పత్తులు జావాలు లుంగీలు జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నట్టు ఆయన చెప్పారు. జావా లుంగీలకు ఇప్పటికీ అరబ్ దేశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత గుర్తింపు.. డిమాండ్ ఉందని వివరించారు. పేద చేనేత కార్మికులకు రాయితీ ధరలపై నూలు.. రంగులు.. రసాయనాలు చేనేత వస్త్రాల ఉత్పత్తి కి అవసరమైన ముడి సరుకులను అందించి ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడానికి మండల కేంద్రాలు.. నియోజకవర్గం ..జిల్లా కేంద్రాల్లో చేనేత కార్మికుల వస్త్ర ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలపై రాయితీ ప్రకటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పులికంటి నరేష్.. సీనియర్ జర్నలిస్ట్ వి యాదగిరి.. బిజెపి ఓబీసీ సెల్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నందు యాదవ్.. పులికంటి వాణి... తదితరులు పాల్గొని చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి : భిక్షపతి యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని, భారతీయ జనతా పార్టీ, హిందూ సంఘాల సుదీర్ఘ పోరాట ఫలితంగా గతంలో హిందువులకు కేటాయించిన 3.20 గుంటలలో ప్రస్తుతం 1.20 గుంటల ప్రభుత్వ భూమిని గ్రేవి యార్డ్, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రొసీడింగ్స్ కు కలెక్టర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఉత్తర్వులు ఇవ్వటం హిందువులుగా స్వాగతిస్తున్నామని స్థానిక అధ్యక్షులు నిజాంపేట బిక్షపతి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో బాచుపల్లి మండలంగా ఏర్పడినప్పటి నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మూడు ప్రధాన గ్రామాలకు కేటాయించడం ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఊతం ఇచ్చేలా వాటిని విభజించు పాలించు అనే చందంగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి 2023లో మూడు మతాలకు అంటే 3.20 గుంటల భూమిని ముస్లిం సామాజిక వర్గానికి, హిందువులకు 3.20 గుంటలు, క్రిస్టియన్స్ కొరకు 3 ఎకరాల భూమిని కేటాయించాలని జీవోను మార్చడం జరిగిందన్నారు. ఒక వర్గానికి కొంత భూమిని ప్రొసీడింగ్స్ కు ఆదేశించినప్పటికిని హిందువులకు, క్రిస్టియన్లకు దక్కాల్సిన వాటా భూమిని కేటాయించడంలో నిర్లక్ష్యం జరుగుతూనే ఉందన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ, హిందూ సనాతన ధర్మ కల్చరల్ అసోసియేషన్ హిందూ సంఘాల కృషి ఫలితంగా స్థానిక అధ్యక్షులు నిజాంపేట బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రసాద్ రాజు వీరు హిందూ సంఘాలతో కలిసి 3.20 ఎకరాల ప్రభుత్వ భూమి హిందువులకు కేటాయించాలని, అదే తరుణంలో ఇతర మతస్థులకు కూడా న్యాయం చేయాలని చేసిన పోరాట ఫలితంగా 1.20 గుంటల స్థలాన్ని హిందువులకు



కేటాయించడానికి ప్రొసీడింగ్స్ కు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే హిందువులకు దక్కాల్సిన మరో రెండు ఎకరాల స్థలాన్ని కూడా సాధిస్తామని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని హిందూ జనాభా కనుగుణంగా మిగతా రెండు ఎకరాలతో పాటు హిందూ జనాభా ప్రతిపాదికన ఎక్కువ స్థలాన్ని సాధించుకోవడానికి పార్టీలకతీతంగా హిందువులందరూ ఐక్యంగా పోరాడుతామని అన్నారు. హిందువులందరూ చైతన్యంతో ఏకతాటిపై వచ్చి హక్కుల కోసం పోరాడితే హిందూ హక్కుల సాధన సాధ్యమని వీరు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీగా తాము ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వారికి కూడా స్థలాన్ని కేటాయించాలని కోరుకుంటున్నామని అన్నారు. కలెక్టర్ కి, బాచుపల్లి ఎమ్మార్వోకి, నిజాంపేట మున్సిపల్ కమిషనర్ కి ఈ సందర్భంగా హిందువుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రావమ్మా..... వరాల తల్లీ - నేడు వరలక్ష్మీ వ్రతం

సిటీబ్యూరో, ఆగస్టు 7: భక్తితో వేడుకొంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్ని ఆచరించడానికి నిష్ఠలు, నియమాలు, మడులు పాటించినా, పాటించకపోయినా నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉండాలి. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కృప కలిగి ఐశ్వర్యం లభిస్తుంది. సకల శుభాలు కలుగుతాయి. ఐశ్వర్యం అంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద లాంటివి కూడా. వ్రతం అనేసరికి అమ్మవారికి ఎంతెంత పూజ చేయాలో, ఎన్నెన్ని నైవేద్యాలు పెట్టాలో అని కంగారు పడనక్కరలేదు. మన ఇంటికి ఎవరైనా బాగా కావలసిన ఒక ముఖ్య అతిథి వచ్చారనుకోండి, మనం వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రేమతో, గౌరవంతో, అభిమానంతో ఎలా గౌరవించి, ఎంత మర్యాదగా సాగనంపుతామో అలా శ్రద్ధగా, భక్తిగా, నిష్ఠగా పూజ చేసుకోవాలి. చేతనైన పిండివంటలు చేయాలి. ఇంటికి వచ్చిన పేరంటాళ్లకు మర్యాద చేసి, కాళ్లకు పసుపు రాసి, నుదుట బొట్టు, మెడకు గంధం పెట్టి, చేతికి తోరం కట్టి, చేతిలో పండ్లు, తాంబూలం పెట్టి, నమస్కరించి, ఆశీస్సులు అందుకోవాలి.

వరలక్ష్మి వ్రతంలో తోరం ఎందుకు?

వరలక్ష్మి వ్రతంలో భాగంగా చేతికి తోరాన్ని ధరించే సంప్రదాయం ఉంది! ఇంతకీ ఈ తోరాన్ని ఎందుకు, ఎలా కట్టుకోవాలో తెలుసుకుందాం...అమ్మవారి అనుగ్రహం మన వెన్నంటే ఉంటూ, సకల విజయాలూ కలగాలని కట్టుకునేదే తోరం. అలా ధరించే తోరం సంతానాన్నీ, సంపదను, సౌభాగ్యాన్నీ ప్రసాదిస్తుందని విశ్వాసం. వరలక్ష్మి అమ్మవారి పూజ కోసం కనీసం మూడు తోరాలను సిద్ధం చేసుకోవాలి. వీటిలో ఒకటి అమ్మవారికి, ఒకటి మనకు, మరొకటి ముత్తయిదువకు అన్నమాట. ఇలా సిద్ధం చేసుకునే తోరాన్ని నవసూత్రం అని పిలుస్తారు. ఆ పేరుని బట్టే ఇందులో తొమ్మిది దారాలు, తొమ్మిది ముడులు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. నవ అనే పదం నవగ్రహాలను, నవనాడులను, నవగ్రంథులను సూచిస్తుంది. అందుకే నవసూత్రం కట్టుకుంటారు. కొందరు ఐదు ముడులు కూడా వేసుకుంటారు. ఇలా కట్టుకున్న ఈ సూత్రంతో ఇహపరమైన విజయాలన్నీ సిద్ధిస్తాయన్నమాట ! ఈ నవసూత్రాన్ని తయారు చేసుకునేందుకు దారాన్ని తొమ్మిది పోగులుగా చేయాలి. అలా దగ్గరకు చేరిన తోరానికి పసుపు పూయాలి. ఆ తోరానికి తొమ్మిది చోట్ల కుంకుమ రాసి, అలా రాసిన చోట ఒకో పూవుని ఉంచుతూ తొమ్మిది ముడులు వేయాలి. ఇ సిద్ధమైన తోరాలను అమ్మవారి ముందు ఉంచి పూజించాలి. దీనినే తోరగ్రంథిపూజ అంటారు. తోరంలోని ఒకో ముడినీ అక్షతలతో కానీ, పూలతో కానీ పూజించడమే ఈ తోరగ్రంథిపూజ.

ఇందుకోసం ఓం కమలాయై నమ: ప్రథమగ్రంథిం పూజయామి ఓం రమాయై నమః ద్వితీయ గ్రంథిం పూజయామి, ఓం లోకమాత్రే నమ: తృతీయ గ్రంథిం పూజయామి ఓం విశ్వజనన్యై నమః చతుర్థ గ్రంథిం పూజయామి ఓం మహాలక్ష్మైనమ: పంచమ గ్రంథిం పూజయామి ఓం క్షీరాబ్ధితనయాయై నమః షష్టి గ్రంథిం పూజయామిఓం విశ్వసాక్షిణ్యై నమః సప్తమ గ్రంథిం పూజయామి ఓం చంద్రసోహదర్యై నమః అష్టమ గ్రంథిం పూజయామి ఓం హరివల్లభాయై నమ: నవమ గ్రంథిం పూజయామి అని చదువుతూ ఒకో ముడినీ పూజించాలి. ఈ తోరగ్రంథి పూజ ముగిసిన తర్వాత...!

బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ మమసౌఖ్యం దేహిమే రమే!!అనే శ్లోకాన్ని చదువుతూ ఆ తోరాన్ని ధరించాలి. తోరాన్ని తప్పకుండా కుడిచేతికే ధరించాలి. అంతేకాదు, ఇలా ధరించిన తోరాన్ని కనీసం ఒక రాత్రి, ఒక పగలన్నా ఉంచుకోవడం మంచిది.

పూజకు కావలసినవి.......

పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు, ఎర్రటి రవికెబట్ట, గంధం, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరాలు కట్టుకోవడానికి దారం, టెంకాయలు, దీపపుకుందులు, ఐదువత్తులతో, హారతి ఇవ్వడానికి, అవసరమైన పంచహారతి, దీపారాధనకు నెయ్యి, కర్పూరం, అగరువత్తులు, బియ్యం, శనగలు మొదలైనవి.

వ్రత విధానం......

ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజామందిరంలో మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. మండపం పైన బియ్యపుపిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటు చేసుకోవాలి. అమ్మవారి ప్రతిమ లేదా ఫొటో అమర్చుకోవాలి. ముందుగా గణపతి పూజ చేసుకుని, నివేదన, హారతి ఇచ్చిన తర్వాత అమ్మవారిని ధ్యాన ఆవాహనాది శోడశోపచారాలతో పూజించుకోవాలి. వ్రత కథ చదువుకుని, అక్షతలు శిరస్సున ధరించాలి. ముత్తయిదువలకు వాయినాలు, తాంబూలాలు ఇవ్వాలి. అనంతరం బంధుమిత్రులతో కలసి భుజించాలి.

శుభకరం వరలక్ష్మి వ్రతం ......

సౌభాగ్యాన్ని, సకల సంపదలను ఇచ్చే శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు నేడు ఆచరించనున్నారు. శ్రావణ మాసంలో తలబెట్టే పనులకు లక్ష్మీదేవి ఆశీర్వాదం ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో వచ్చే శుక్రవారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అమ్మ వారి అనుగ్రహం పొందడానికి మహిళలు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరిస్తారు. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు, ఆకుపచ్చ చీరలను మహిళలు కొనుగోలు చేసి వ్రతానికి సిద్ధం చేసుకున్నారు.

వ్రతం ఆచరణలో ప్రత్యేకతలు......

వ్రతంలో ముందుగా వరలక్ష్మీ అమ్మవారి చిత్రపటాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక నైవేద్యాలు, పండ్లు, పూలు గాజులతో అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహిస్తారు.

అమ్మవారికి నచ్చిన ఐదు రకాల పిండి వంటలు గారెలు, బూరెలు పులిహోర, పూ ర్ణాలు నైవేద్యంగా పెడతారు.

అమ్మవారికి శనగలు ప్రసాదం అత్యంత ప్రీతికరం కావడంతో నైవేద్యంగా పెడతారు. మహిళలు ఎరుపు రంగు చీరగాని ఆకుపచ్చ రంగు చీరగాని బంగారు రంగు చీరలు ధరించి అమ్మవారికి పూజలు జరుపుకుంటారు. కొందరు అమ్మవారి చిత్రపటం ఎదుల కలశ స్థాపన చేశారు. వరలక్ష్మీ వ్రతాన్ని కోరిన కోర్కెలు నెరవేరాలని, కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ మహిళలు ఆచరి స్తారు. వ్రతాన్ని ఆచరిస్తే వారి ఇళ్లలో అష్టైశ్వర్యాలు కలుగుతాయని నమ్ముతారు. వ్రతం అనంతరం వాయినాలు ఇవ్వడం, వారి ఆశీర్వాదం తీసుకోవ దం జరుగు తుంది.

వాయినంలో జాకెట్ ముక్క, అరటి పండ్లు, గాజులు, శనగలు, వక్కపొడి, పసుపు కుంకుమ కలిపి ముత్తైదువులకు ఇస్తారు. అనంతరం వారి ఆశీర్వాదం తీసుకుంటారు.

ప్రతి సంవత్సరం వరలక్ష్మి వ్రతం తప్పనిసరిగా చేస్తే మహిళలకు ఎంతో పుణ్యం లభిస్తుంది. శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ముత్తైదువులు అత్యంత నిష్టతో చేసుకుంటారు. పూజాఫలం తప్పకుండా లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. - సత్యారావమ్మా నారాయణ శర్మ , పురోహితులు - చింతపల్లి వెంకట నర్సింహారెడ్డి , సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్ 94 93154053

## వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 7 : వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి తమ సంస్థ కృషి చేస్తుందని లాఫ్కో సీఈఓ కెపి పద్మ కుమార్, సిఓఓ శర్వణ కుమార్ అన్నారు. లాఫ్కో డిస్ట్రిబ్యూటర్స్ సమావేశాన్ని ఓ హోటల్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఈఓ కెపి పద్మ కుమార్, శర్వణ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లాఫ్కో ప్రధానంగా లాటెక్స్, మెమరీ ఫోమ్ మ్యాట్రెస్‌లను తయారు చేస్తుందన్నారు. లాఫ్కో మ్యాట్రెస్‌లు మంచి నాణ్యతతో పాటు దీర్ఘకాల మన్నికతో ఉంటాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ స్టోర్ కాకుండా ఆఫ్ లైన్ లో వినియోగదారులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీ బజరంగి ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ ముచ్చెర్ల భూమయ్య, సత్యవరపు సాయి చంద్, శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నిచర్ డిస్ట్రిబ్యూటర్స్ రాహుల్ అగ్రవాల్, గునేష్ సోమాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ తల్లి బోనాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి నాగ ప్రతిష్ట, బోనాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవ, శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు వెంబడి బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య సర్గారి బీమ్, సత్తిరెడ్డి, వెంకటేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, సాయి ముదిరాజ్, బాలకృష్ణ, అంతమొల్ల కిట్టు, గడీల బాబు, గడీలా రవి, శ్రీకాంత్, తలారి సాయి, రవి రాజ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కు కార్నియల్ న్యూరోటైజేషన్‌లో గ్లోబల్ గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ప్రపంచంలో కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్స నిర్వహించే కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ 2019 నుంచి 40 పైగా ఈ తరహా శస్త్రచికిత్సలు నిర్వహించింది. అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసింది. ఈ విధానంలో న్యూరోట్రోఫిక్ కెరటిటిస్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశలు కలిగించింది. ఈ వ్యాధికి గతంలో ఉపశమన చికిత్స మాత్రమే నిర్వహించేవారు. 'కార్నియల్ న్యూరోటైజేషన్' ఒక ప్రత్యేకమైన మైక్రోసర్జికల్ టెక్నిక్. ఇది సహజంగా నరాల సరఫరా కోల్పోయిన కార్నియాకు (కంటి పొర) మళ్లీ అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా ఉంటుంది. కార్నియా అనుభూతి కోల్పోతే కంటికి ఇరిటేషన్, గాయం జరిగినా గుర్తించలేని స్థితి ఏర్పడుతుంది. దీంతో సహజ రక్షణ ప్రతి చర్యలను ప్రభావితం చేస్తుంది. పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం వంటి చర్యలు ప్రభావితం అవుతాయి. ఈ అనుభూతి కోల్పోవడం అనేది పుట్టుకతో లోపం, గాయం, న్యూరోసర్జరీ తర్వాత నరాల డ్యామేజ్ వల్ల కలగవచ్చు.

ఈ శస్త్రచికిత్స ప్రక్రియలో మైక్రోసర్జరీ టెక్నిక్ ఉపయోగించి ముఖం (ప్రత్యేకంగా నుదురు), కాలి భాగాల నుంచి ఆరోగ్యకరమైన స్పర్శ నరాలను తీసుకుని కార్నియా సమీపానికి జోడించడం జరుగుతుంది. కొన్ని నెలల వ్యవధిలో ఈ నరాలు కార్నియాలోకి ప్రవేశిస్తాయి. అనంతరం ఆ అనుభూతిని తిరిగి లభిస్తుంది. ఈ విధంగా మళ్లీ పొందిన అనుభూతి వల్ల పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం, గాయాల మానడం వంటి కంటి సహజ క్రియలు యథాతథంగా జరుగుతాయి. ఇది కంటికి సాంత్వన కలిగించడమే కాక, దృష్టిని కాపాడడంలో కూడా సహాయపడుతుంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కార్నియల్ న్యూరోటైజేషన్ విధానం ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే, ఇందులో ప్రత్యేక నైపుణ్యం, ఆధునిక సాంకేతికత, విష్టవాత్మక చికిత్స అమలు ఒకేచోట ఉంటాయి. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోని అరుదైన కేంద్రాలలో ఒకటి. ఇక్కడ కార్నియల్ నిపుణులు, న్యూరోసర్జన్లు, ఆక్యులోప్లాస్టిక్ సర్జన్లు, అనస్థీషియాలజిస్టులు, న్యూరాలజిస్టులు, సహాయక సిబ్బంది ఒకేచోట పని చేస్తారు.

ఈ రకమైన సమగ్ర నైపుణ్యం ఒకే సంస్థలో లభించడం చాలా అరుదు. దీంతో అత్యంత క్లిష్టమైన సూక్ష్మ శస్త్రచికిత్సలు, నరాల బదిలీ ప్రక్రియలు సజావుగా నిర్వహిస్తున్నారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ దేశంలో 2019 నుంచి ఇప్పటివరకు 40 పైగా కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించింది. ఆధునిక మైక్రోసర్జికల్ పరికరాలు, శస్త్రచికిత్స సమయంలో నరాలను గుర్తించే యంత్రాలు, కార్నియాకు సంబంధించిన హెచ్‌డీ హ్యూమన్ ఇమేజింగ్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ ఆధునిక పరికరాలు చాలా కేంద్రాల్లో లభించవు. పిల్లలు, పెద్దలకు వచ్చే న్యూరోట్రోఫిక్ కెరటిటిస్ చికిత్సలో విశేష అనుభవం ఉంది.

## ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం గౌరెల్లి గ్రామం సువర్ణభూమి అపార్ట్మెంట్ వద్ద నివాసం ఉండే చత్తీస్గడ్ చెందిన ప్రసాద్ ఈనెల 6వ తేదీన సాయంత్రం కూరగాయలు కొనడానికి వెళ్లాడు. తెలుగు ఇంటికి వచ్చి చూసేసరికి భార్య సంతోషి, పిల్లలు హితేష్, నిధి కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఆరా తీసిన ఆచూకీ లభించలేదు. దీంతో నాగోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## టీచర్లు లేకుండా విద్యాబోధన ఎలా...?

పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 07). రెసిడెన్షియల్ స్కూల్ లో మాథ్స్ ,కెమిస్ట్రీ టీచర్లు లేకుండా ఎన్ని రోజులు విద్యాభోదహన చేస్తారని వెంటనే టీచర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ పరిగి పట్టణంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు గురువారం తరగతులు బహిష్కరించి పాఠశాల ఆవరణలో చేస్తూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుతున్నా మాథ్స్ ,కెమిస్ట్రీ సబ్జెక్ట్ టీచర్లను నియమించలేదు విద్యార్థులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు.

# ప్రపంచ ప్రఖ్యాత సంస్థకు అధిపతిగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థి



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వినియోగదారుల వస్తువుల సంస్థకు అధిపతిగా నియమితుడైన తమ పూర్వ విద్యార్థి శైలేష్ జెజురికార్‌ను హైదరాబాదు పబ్లిక్ స్కూల్ సొసైటీ హర్షోత్సాహాలతో అభినందించింది. 1984 సంవత్సరంలో చదువుకున్న శైలేష్ జనవరి 1, 2026 నుండి సంస్థకు అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఆ సంస్థలో ప్రధాన కార్యనిర్వాహక అధికారిగా ఉన్న శైలేష్, దాదాపు రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ సంస్థకు నాయకత్వం వహించనున్న తొలి భారతీయుడిగా, అలాగే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి వచ్చిన తొలి నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బేగంపేట, రామంతపూర్, వరంగల్, కడప నగరాల్లో విద్యా విస్తరణ కలిగి ఉన్న ఈ విద్యాసంస్థ, తమ పూర్వ విద్యార్థుల విజయాలను గర్వంతో గుర్తు చేస్తూ, శైలేష్‌ను ప్రత్యేకంగా అభినందించింది. ప్రపంచ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దే బేగంపేట పాఠశాల తన ఘనతను మరోసారి నిరూపించుకుంది. "శైలేష్ నాయకత్వం, నిజాయితీ, విశ్వ పౌరసత్వం అనే విలువలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తి. 1984లో హెడ్ బాయ్‌గా ఉన్నప్పుడు అతడు చూపిన సరళత, అధ్యయన నైపుణ్యం, క్రీడాపటిమ, మనోభావాలు అప్పుడే ప్రత్యేకమైనవి. అలాంటి గుణాలే అతడిని ఈ స్థాయికి తీసుకువచ్చాయి," అని సొసైటీ అధ్యక్షుడు గుస్తి నోరియా పేర్కొన్నారు. "శైలేష్ ప్రస్తుతం మైక్రోసాఫ్ట్‌లో సత్య నాదెళ్ల, అడోబ్‌లో శంతను నారాయణ్, ఫెయిర్‌ఫ్యాక్స్‌లో ప్రేమ్ వాట్సా, ప్రపంచ బ్యాంకులో అజయ్ బంగా లాంటి వ్యక్తులతో పాటు హెచ్ పి ఎస్ స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెబుతున్నాడు. వారి ప్రయాణాలు మా విద్యా వ్యవస్థలోని మార్గదర్శక విలువలను ప్రతిబింబిస్తున్నాయి," అని ఆయన స్పష్టం చేశారు. తమ పాఠశాల తన జీవిత ప్రయాణానికి బలమైన పునాది వేసిందని పేర్కొంటూ, శైలేష్ మాట్లాడుతూ, "ఇక్కడి బోధన వాతావరణం, ఉపాధ్యాయుల నిబద్ధత, సహచరుల ప్రోత్సాహం నా జీవన మార్గాన్ని తీర్చిదిద్దాయి. ఆ అనుభవాలు నన్ను నడిపిస్తూ ఉంటాయి. ఈ కొత్త బాధ్యతను స్వీకరించనున్న సమయంలో ఆ జ్ఞాపకాలను గుండెల్లో ఉంచుకుంటూ, ప్రపంచ ప్రజలకు సేవ చేయడం కోసం ఎదురుచూస్తున్నాను," అన్నారు.

# ఏబీవీపీ మహేశ్వరం నగర నూతన కమిటీ ఎన్నిక

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 7): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో నగరసభ నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో నూతన నగర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సమైక్య కార్యదర్శి కందడి శ్రీరామ్ వీరపట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణలు పాల్గొన్ని మాట్లాడుతూ.. జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతొ జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నరు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నది అన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దీక్ష భక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థ నిలిచిందని అన్నారు మహేశ్వరం నగర అధ్యక్షులుగా శ్రీనివాస్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్ నియమితులైనారు.



# ఏబీవీపీ నగర కార్యదర్శిగా గంగవరం వినయ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు నగర కార్యదర్శిగా గంగవరం వినయ్ ను ప్రకటించారు.కందుకూరు నగర ముఖ్య కార్యకర్తల కార్యకర్తల సమావేశం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ కళామంచ్ మణికంఠ పాల్గొని మాట్లాడుతూ ... జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఏర్పడి 75 సంవత్సరాలకాలంగా దేశంలో లక్షల మంది విద్యార్థుల మధ్య ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని అన్నారు. ఉపాధ్యక్షులుగా అమరేందర్, ధరణి, సంయుక్త కార్యదర్శి లుగా కిరణ్, వరుణ్,ఎ. శివ,దినేష్,రాంచరణ్, కార్యవర్గ సభ్యులుగా నందు, మహేష్, విశ్వనాథ్, ఆకాష్, అచూత్, ప్రణీత్, జశ్వంత్, వినయ్, ఎస్ఎఫ్ డి కన్వీనర్ మణికంఠ, కళామంచ్ కన్వీనర్ గా కార్తీక్, ఎస్ఎఫ్ ఎస్ కన్వీనర్ సాయి తేజ, క్రీడా కన్వీనర్ మణి లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతిప్రసాద్ ,నగర అధ్యక్షులు వెంకటేశ్, కందుకూరు నగర పూర్వ కార్యదర్శి భాను ప్రసాద్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు...

మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 7)ః మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సొసైటి ఫర్ సైబర్ సెక్యూరిటి కౌన్సిల్ (ఎస్.సి.ఎస్.సి) సభ్యులు నీతా వడ్డేరే మరియు సైబరాబాద్ పోలీస్‌ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ అధికారులు వి. నవీన్‌చారి, మల్లేశ్వర్‌రావు, మస్తాన్ వలి, పోలీస్ శివ నాగేశ్వర్‌రావు అధికారుల ఆధ్వర్యంలో గురువారం మణికొండ మున్సిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిర ంజన్ సహకారంతో 1415మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను గూర్చి వివరించి వారిచే ట్రాఫిక్ నిబంధనలను అనుసరించే విధంగా వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోను పిల్లలు వాహనాలను నడుప కూడదని, ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు గురికావొద్దని, తల్లిదండ్రులకు పుత్ర శోక సంద్రంలో ముంచరాదని అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్రస్టు ద్వారా బిస్కెట్ ప్యాకెట్లను అందివడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ పోలీస్!

- సైబరాబాద్ సిపి ఆదేశాలమేర
- ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్
- ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్‌లో అమలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఎస్ఐ ఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు తిరగాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయవృద్ధుల, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.

# నేడు కొల్కులపల్లి రామలింగేశ్వరాలయంలో సామూహిక కుంకుమార్చన

భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 07): మాడ్గుల మండలం కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 8న సామూహిక కుంకు మార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి తెలిపారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సంద ర్భంగా ఉదయం 11గంటలకు నిర్వహించే సామూహిక కుంకు మార్చన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులంతా తరలివచ్చి అమ్మవారి కరుణకు పాత్రులు కావాలని ఆమె కోరారు. ఈమేరకు కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించనున్న సామూహిక కుంకుమార్చన వివరాలను గురువారం మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

# డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 7): తుక్కుగూడ మున్సిపల్ 10వ వార్డు హెచ్‌పి పెట్రోల్ పంప్ పక్క కాలనీలో మున్సిపాలిటి నిధులతో అండర్ డ్రైనేజీ పనులను గురువారం మాజీ కౌన్సిలర్లు రవి నాయక్ పరిశీలించారు. పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు తెలిపారు. మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్ పనులనీ కూడా పూర్తి చేపిస్తాను అని మాజీ కౌన్సిలర్ రవి నాయక్ తెలియ జేశారు. ప్రజాసమాసాలపై ప్రజలోకి వెళ్లి ప్రజల తరుపునా పోరాడుతానని చెప్పారు.